ప్రజాశక్తి

మంగళవారం 2 జులై 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

జంబో హోర్డింగ్స్‌పై టిడిపి నేతల కన్ను

- యాడ్స్ రూపంలో రూ.కోట్లు వసూలు
- కార్పొరేషన్‌కు అరకొరగా చెల్లింపులు



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ప్రధాన కూడలి ప్రదేశాల్లో, విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో అత్యంత ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన జంబో హోర్డింగ్స్‌ను తొలగించాలని నగర టిడిపి నాయకులు యోచిస్తున్నారు. వీటికి అనుమతించి వైసిపి నేతలు ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. వైసిపిలోనే కొంతమంది కార్పొరేటర్లు వ్యతిరేకించినా మేయర్ కావటి మనోహర్ నాయుడు, అప్పటి వైసిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మరికొంత మంది నాయకులు కలిసి వీటిని ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు. కూడలి ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన జంబో హోర్డింగ్స్ వల్ల ప్రమాదం పొంచి ఉందని పలువురు నేతలు చెప్పినా పెడచెవినపెట్టారు. హోర్డింగ్స్ నిర్వహాకుల నుంచి కొంత మంది నాయకులకు రూ.లక్షల్లో ముడుపులు అందడం వల్ల నిబంధనలకు విరుద్ధంగా వీటిని ఏర్పాటు చేశారన్న ఆరోపణలు వచ్చాయి. గుంటూరులోని 25 కూడలి ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఒక్కో హోర్డింగ్‌పై ఫెక్సీ యాడ్ ఏర్పాటు చేసుకుంటే సంబంధిత ఏజెన్సీకి లక్షల్లో చెల్లించాల్సి వస్తోంది. వీరు కార్పొరేషన్‌కు దాదాపు రూ.కోటి వరకు బకాయిలు వున్నారు. ఈహోర్డింగ్స్‌కు సంబంధించి కార్పొరేషన్‌కు భారీగా బకాయిలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మరో వైపు కార్పొరేషన్ హోర్డింగ్స్ ఏర్పాటు చేసి యాడ్స్ రూపంలో రుసుము వసూలు చేయరాదని హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని దాదాపు ఐదేళ్లుగా కార్పొరేషన్ ఆదాయానికి గండిగొడ్తున్న అధికారులు వీటికి మాత్రం అడ్డగోలుగా అనుమతి ఇచ్చారు. ఒక ఏజెన్సీ లీజుకు తీసుకుని మరొక ఏజెన్సీ వీటిని నిర్వహిస్తోంది. బకాయిలు ఉన్నా వీటి వసూలుపై దృష్టి సారించడంలేదు. కార్పొరేషన్‌కు పన్నులు చెల్లించకుండా అప్పటి అధికారపార్టీ నాయకులకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఇచ్చి పన్నుల ఎగువేతకు పాల్పడుతున్నారు. హోర్డింగ్‌ల ఫీజుతోపాటు వృత్తి పన్ను, జిఎస్‌టికూడా ఎగవేతకు పాల్పడుతున్నారని ఆరోపణలు వచ్చాయి. హోర్డింగ్స్‌కు సంబంధించి పాత బకాయిలు, ఈ ఏడాది బకాయిలు అన్ని కలిపి రూ.5 కోట్ల పైనే ఉన్నాయి. ఈవిషయంలో ప్రణాళిక విభాగం అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. టెండరు కైవసం చేసుకున్న ఏజెన్సీ నుంచి లీజు మార్పిడి చేయడంలో అధికార పార్టీ నాయకులు కీలక భూమిక పోషించారు. కార్పొరేషన్‌కు బకాయిలు చెల్లింపులపై తమది బాధ్యత కాదంటే తమది కాదని రెండు ఏజెన్సీలు ఒకరిపై మరొకరుచెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నాయి. సబ్‌లీజుకు తీసుకున్న వ్యక్తి వైసిపి నాయకులకు బంధువు కావడం వల్ల అధికారులు మిన్నకుండి పోతున్నారు. ట్రాఫిక్ ప్రధాన కూడలి ప్రాంతాల్లో హోర్డింగ్‌లు ఉండకూడదని కేంద్ర ఉపరితల రవాణాశాఖ, ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు ఉన్నా అధికారులు హోర్డింగ్‌లకు అనుమతి ఇచ్చారు. హోర్డింగ్‌లతో పాటు సిసి

2లో



మంగళగిరిలో ఆటో కార్మికుల నిరసన

భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని

ఆటో డ్రైవర్ల నిరసన

2లో



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు

4న దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్



పెనుమాక సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

రాజధాని రైతులకు కౌలు గడువు పెంపు!

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

పెనుమాకలో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని ప్రాంతంలో భూములు ఇచ్చిన రైతులకు 10 ఏళ్లపాటు కౌలు ఇచ్చే గడువును మరికొంత కాలం పొడిగించాలని యోచిస్తున్నట్టు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. పెనుమాకలో బాణావతు పాములు నాయక్ కుటుంబంలో ముగ్గురికి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ 2015లో భూములు ఇచ్చిన సందర్భంలో 10 ఏళ్లపాటు కౌలు ఇస్తామని చెప్పామని ఈ ఏడాదితో 10 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ గడువు పెంచాలన్న ఆలోచనలో ఉన్నామని తెలిపారు. పెనుమాకలో బానావత్ పాములు నాయక్ కూతురు ఇస్లావతి బాయికి వితంతు పెన్షన్, పాములు నాయక్ కు వద్ధాప్య పెన్షన్, భార్య సీతా బాయికి రాజధాని పరిధిలో భూమిలేని వారికి ఇచ్చే వ్యవసాయ కూలీ పెన్షన్‌ను అందించారు. నాయక్ భార్య ఇచ్చిన టీ తాగిన సిఎం చంద్రబాబు వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. నాయక్ ఇల్లు లేదని సీఎంతో చెప్పగా తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపి... ఇంటి నిర్మాణానికి



పింఛను పంపిణీ చేసిన రాములు నాయక్ ఇంటిలో టీ తాగుతున్న చంద్రబాబు నాయుడు

అవసరమైన ఏర్పాట్లు చేయాలని వెంటనే అధికారులను ఆదేశించారు. ఎస్టీ వాడలోనే తిరిగి స్థానికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మసీదు సెంటరులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమ ంలో పాల్గొని లబ్ధిదారులు, ప్రజలతో సిఎం చంద్రబాబు ముచ్చటించారు. వారి విజ్ఞాపన మేరకు గిరిజన కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తున్నట్టు సిఎం తెలిపారు. గుంటూరు జిల్లా మొత్తం 2,61,588 మందికి పెన్షన్లు ఇస్తున్నామని వీరికి ఈనెల లో రూ.111 కోట్లు కేటాయించినట్టు

2లో

చురుగ్గా పింఛన్ల పంపిణీ

ఉత్సాహంగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

పింఛన్లలో చేతివాటం : మాచర్లలో ఉద్యోగి సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ గుంటూరు,పల్నాడు ఉత్సాహ భరితంగా జరిగింది. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నశీర్ అహ్మద్, బి.రామాంజనేయులు గుంటూరులో జరిగిన పింఛన్లపంపిణీలో పాల్గొన్నారు. ఆయా నియోజక వర్గాల ప్రజా ప్రతినిధులంతా వారి నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం గుంటూరు జిల్లాలో 2,58,786మంది పింఛను దారులు ఉండగా 2,44,871 మందికి 94.62 శాతం పంపిణీ పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో 2,79, 975 మంది ఉండగా 2,59,453 మందికి 92.47 శాతం పంపిణీ చేసినట్టు అధికారులు చెప్పారు. అలాగే గుంటూరు జిల్లాలో రూ. 173.29 కోట్లకు గాను 164.25 కోట్లు, పల్నాడులో రూ.190.95 కోట్లకు గాను రూ.177.02 కోట్లుపంపిణీ చేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి. గుంటూరు కార్పొరేషన్‌లో 96.12 శాతం పంపిణీ చేసినట్టు నగర కమిషనర్ చేకూరి కీర్తి తెలిపారు. మొత్తం 59,043 మందికి గాను 57,096 మందికి



గుంటూరులో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే గల్ల అరుణ, కమిషనర్

2లో

చురుగ్గా పింఛన్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేశామన్నారు. జిల్లాలో ఉదయం కొద్దిసేపు సాంకేతిక సమస్యలతో సర్వర్లు పనిచేయక ఇబ్బంది పడినా మధ్యాహ్నం నుంచి పంపిణీ ఊపందుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా పెంచిన ఫింఛను సొమ్ము ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి వర్తింప చేస్తుండటంతో ప్రతి ఒక్కరికి మూడు నెలల అదనపు సొమ్ము కూడా అందించారు. వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలకు రూ.3 వేల పింఛను రూ.4 వేలకు పెరిగింది. వీరికి మూడు నెలల సొమ్ము మరో రూ.3 వేలు కలిపి ఒక్కొక్కరికి రూ.7 వేలు, వికలాంగులకు రూ.6 వేలు అందించారు. పలు చోట్ల సచివాలయం ఉద్యోగులు చేతి వాటం ప్రదర్శించినట్టు ఆరోపణలు వచ్చాయి.మాచర్ల 9వ వార్డులో సచివాలయం ఉద్యోగి నాయక్ పింఛనుదారుల నుంచి రూ.500 వసూలు చేయగా అతన్ని అధికారులు సస్పెండ్ చేశారు. మంగళవారం కూడా పింఛన్ల పంపిణీ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

పింఛన్లలో చేతివాటం : మాచర్లలో ఉద్యోగి సస్పెన్షన్

ప్రజాశక్తి-మాచర్ల

పింఛన్ల పంపిణీలో చేతివాటం ప్రదర్శించిన సచివాలయం ఉద్యోగిని మునిసిపల్ కమిషనర్ సస్పెండ్ చేసిన ఘటన పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో సోమవారం జరిగింది. పెంచిన ఫించన్ల సొమ్ము ఒక్కో లబ్ధిదారునికి రూ.7 వేలు ఇవ్వాల్సి ఉండగా స్థానిక 9వ వార్డులో సచివాలయ ఉద్యోగి ముడావత్ బాలూనాయక్ ఒక్కొక్కరి వద్ద రూ.500 తీసుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై కొంతమంది ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 9వ వార్డు సచివాలయ సంక్షేమ కార్యదర్శి ముడావత్ బాలునాయక్ తాను పంచవలసిన రూ 7వేలకు బదులు, రూ 500 తగ్గించి రూ 6,500 పంపిణి చేస్తున్నారని సోషల్ మీడియాలో వచ్చిన అంశాన్ని కొంత మంది ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మారెడ్డి చూపించడంతో ఆయన ఈఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే శాఖాపరమైన విచారణ జరపమని మున్సిపల్ కమీషనర్ దేవళ్ళ వెంకటదాసుకు ఆదేశాలు ఇచ్చారు. మునిసిపల్ కమిషనర్ దేవళ్ల వెంకట దాసు సంఘటన స్థలానికి వచ్చి లబ్ధిదారులను విచారించారు. రూ.500 చొప్పున బాలూ నాయక్ తీసుకున్న మాటవాస్తవమేనని నిర్ధారణ కావడంతో అతన్ని ఉద్యోగం కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు ఉన్నాతాధికారులకు నివేదిక ఇవ్వగా వారి ఆదేశాల మేరకు బాలు నాయక్‌ను సస్పెండ్ చేశారు. అతను వసూలు చేసిన రూ 500ను పెన్షన్‌దారులకు వాపసు ఇప్పించారు.

రాజధాని రైతులకు కౌలు గడువు పెంపు!

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. గత నెలలో కేవలం రూ.81 కోట్లు కేటాయించగా ఈ నెలలో ఈ సొమ్ము రూ.111కోట్లకు పెరిగిందన్నారు. బానావత్ రాములు నాయక్ ఇంటికి వెళ్లి వద్ధాప్య పెన్షన్ కింద రూ.4 వేలు అందించా. ఆయన భార్య సీతాబాయికి సీఆర్డీయే పరిధిలో భూమిలేని వారికి అందించే జాబితా కింద రూ.5 వేలు పెన్షన్ అందించాం. ఆయన కూతురు ఐలావత్ సాయిబాయికి వితంతు పెన్షన్ కింద రూ.4 వేలు అందించాం. వీరికి మూడు నెలల బకాయిలతో కలిపి అందించాం. బీదవారైన రాములు నాయక్ కుటుంబం పూరింట్లో ఉంటోంది. కౌలుకు భూమి సాగు చేస్తే రూ.8 లక్షల నష్టపోయారు. వారి పరిస్థితి చూడగానే చాలా బాధేసింది. ప్రభుత్వం తరపున ఇల్లు కట్టిస్తానని మాటిచ్చాను. ఇలాంటి వారు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. పేదలను ఆదుకోవడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వ :హయంలో రాజధాని తరలిపోతుందని అమరావతి వాసులంతా బాధపడ్డారని తెలిపారు. రాజధాని అమరావతికి రైతులు భూములిచ్చారు..దానికి ప్రతిఫలం కేవలం కౌలు మాత్రమే ఇచ్చామని తెలిపారు. గతంలో రాజధాని గ్రామాల్లో అప్పటి సిఎంజగన్ పర్యటిస్తే పరదాలు కట్టే వారని, ఇక మీదట తాను వెళ్లే దారుల్లో పరదాలు కట్టినట్లు మళ్లీ కనబడితే సస్పెండ్ చేస్తా. అధికారులు కూడా పాతరోజులు మర్చిపోయి కొత్త రోజుల్లోకి రావాలి. కొత్త శకానికి...కొత్త పాలనకు అందరూ అలవాటు పడాలన్నారు. పరదాలు కట్టాలన్న ఆలోచన వస్తే ఇక షాక్ ట్రీట్ మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా. చెప్పిన దాని ప్రకారం నడుచుకోకపోతే మళ్లీ 1995 నాటి సీఎంను చూస్తారన్నారు. ఎప్పుడూ జరగని అభివద్ధిని మంగళగిరి నియోజకవర్గంలో చేసి చూపిస్తామన్నారు. మంత్రులు నారా లోకేష్, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డయేరియా నివారణకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

అతిసార వ్యాధిని అరికట్టేందుకు అవగాహన కోసం రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జెసి జి.రాజకుమారి, వైద్యారోగ్యశాఖ అధికారులతో కలిసి సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ జులై 1 నుండి ఆగస్టు 31వ తేదీ వరకూ రెండు నెలలపాటు 'డయేరియాను ఆపండి' క్యాంపెయిన్‌ను జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఉచితంగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. జిల్లాలోని పిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిల పరిధిలో ఆశాలు, ఏఎన్ఎంల ద్వారా వీటిని పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. ప్రజల్లో అవగాహనతో డయేరియా నివారణ సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, యం.గంగరాజు, డిఆర్ఒ పెద్దిరోజా, ఆర్‌డిఒ పి.శ్రీఖర్, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఎంహెచ్ఒ అంగన్‌వాడీ చిన్నారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు.

పురుగుమందుల షాపుల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు వ్యవసాయాధికారులు సోమవారం పట్నం బజారులోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, బిల్లు పుస్తకాలు, స్టాకు బోర్డులు, నిల్వలలు తనికీ చేశారు. స్టాకుబోర్డు, ప్రైస్ బోర్డు లేనందున, సరిగా అప్‌డేట్ చేయకపోవటంతో రూ.11,77,550ల విలువైన 4425 యూనిట్లు పురుగు మందుల నిల్వల విక్రయాలు నిలుపుదల చేశారు. ప్రతి ఒక్క డీలర్ రైతులకు బిల్లులు ఇవ్వాలని, బిల్లులపై రైతుల సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే స్టాకు బోర్డు, రిజిస్టర్ ఆప్‌డేట్‌గా ఉంచుకోవాలన్నారు. విత్తనాలు ఎంఆర్‌పి కంటే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు యం.సునీల్, గుంటూరు మండల వ్యవసాయాధికారి వి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్:ఎలాంటి అనుమతులు లేకుండా నకిలీ విత్తనాలను అంటగట్టి రైతులను మోసంచేసిన, ఎమ్మార్పి ధరలు కంటే అధికంగా విక్రయించిన డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని తెనాలి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ ఉషారాణి అన్నారు. స్థానిక గంగానమ్మపేటలో పలు దుకాణాల్లో విజిలెన్స్ అధికారులతో సోమవారం తనిఖీలు నిర్వహించారు. సరైన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్ లేకుండా విక్రయాలు సాగిస్తున్న నంబూరి శ్రీ శంకర్ దుకాణంలో రూ 2.52 లక్షలు విలువైన నాలుగు రకాలు పురుగుమందులను విక్రయించకుండా నిలిపివేశారు.

వర్సిటీ తాత్కాలిక రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ సంధ్య

ప్రజాశక్తి-ఎఎన్‌యు :ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తాత్కాలిక రిజిస్ట్రార్ గా ప్రొఫెసర్ సంధ్యకోలేను నియమిస్తూ సోమవారం ఉదయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు రిజిస్ట్రార్ గా కొనసాగిన ఆచార్య బి. కరుణ తనను పదవి నుంచి రిలీవ్ చేయాలని కోరగా ఆమె రిలీవ్ ను అనుమతించి తాత్కాలిక రిజిస్ట్రార్ గా సంధ్యకోలే కు బాధ్యతలను అప్పగించారు. సంధ్యకోలే తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రిజిస్ట్రార్ పదవిలో కొనసాగనున్నారు.

రెక్టర్ రాజీనామా : ఏఎన్యూ రెక్టార్ ప్రొఫెసర్ పి. వరప్రసాద్ మూర్తి తన పదవికి రాజీనామా చేస్తూ రాజీనామా లేఖను ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలే కు అందజేశారు. సోమవారం సాయంత్రం ఆయన తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్య కోలే మాట్లాడుతూ గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ , రెక్టర్ ప్రొఫెసర్ పి వర ప్రసాద్ మూర్తి రాజీనామా లేఖలను ఉన్నత విద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పంపినట్లు పేర్కొన్నారు.

పదవుల నుంచి రిలీవ్ కోరిన అధికారులు

విశ్వవిద్యాలయంలో పాలనాపరమైన పదవులు నుంచి తమను రిలీవ్ చేయాలని కోరుతూ వర్శిటీ లోని డైరెక్టర్లు, కోఆర్డినేటర్ లు మూకుమ్మడిగా తమ రిలీవింగ్ ఆర్డర్లను సోమవారం ఉదయం వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ కు అందజేశారు. రాజశేఖర్ రాజీనామాకు ముందు వీరంతా తమను బాధ్యతల నుంచి తప్పించాలని ఆయన్ను కోరడం విశేషం. రిలీవింగ్ కోరిన వారిలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి .కరుణ, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు , సి డి సి డి న్ ప్రొఫెసర్ కె .మధుబాబు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ్ కుమార్, ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ చెన్నారెడ్డి, దూర విద్యా కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ సోమ శేఖర్, పే రోల్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ బి. సత్యనారాయణ, బాలుర వసతిగహాల చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ జి. నాగరాజు లు తమను రిలీవ్ చేయాలని కోరారు. వారి విన్నపాలను ఇన్చార్జి రిజిస్టర్ ప్రొఫెసర్ సంధ్యకోలేక పంపినట్లు వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ తెలియజేశారు.

విధుల్లోకి నలుగురు అతిధి అధ్యాపకులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అతిధి అధ్యాపకులుగా తొలగింపబడిన నలుగురు అతిధి ఆధ్యాపకులను తిరిగి నియమించుకున్నట్లు ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలే తెలిపారు. సోమవారం ఉదయం నలుగురు అతిథి ఆధ్యాపకులు కోర్టు ఆర్డర్ కాపీలను ఉపకులపతి ఆచార్య పి రాజశేఖర్ కు అందజేశారు. .

భారతీయ న్యాయ సంహిత చట్టాన్ని నిలిపివేయాలని

ఆటో డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి మంగళగిరి :కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టాన్ని అమలు నిలిపివేయాలని కోరుతూ అఖిలభారత రోడ్డు రవాణా కార్మికుల సమైక్య పిలుపుమేరకు సోమవారం మంగళగిరి పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్లు కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఈ చట్టం వలన రవాణా కార్మికులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. 10 6 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లు మాత్రమే కారణం కాదని ఇంకా అనేక అంశాలు కారణం అవుతున్నాయని అన్నారు. ఈ చట్టం అమలను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వై కమలాకర్, ఎం బాలాజీ, ఆటో యూనియన్ నాయకులు రాంబాబు, చైతన్య, బాలాజీ, నవీన్, గణేష్, విజయ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : ప్రస్తుత ప్రభుత్వ విధానాలు కారణంగా రవాణారంగం కుదేలైందని, పెట్రోలు డీజిల్, గ్యాస్, వాహనాల విడిభాగాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు

తెనాలిలో



క్రిమినల్ చట్టాలను అమలు చేయరాదని కోరుతూ సిఐటియు అనుబంధ సంస్థ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా కమిటీ స్థానిక గంగానమ్మపేటలో నిరశన కార్యక్రమం చేపట్టారు. ఆటో కార్మికులకు సంఘీభావం తెలుపుతూ సిఐటియు నాయకులు బాబు ప్రసాద్ నిరసనలో పాల్గున్నారు. తొలుత రోడ్లు, రవాణా రంగాన్ని కాపాడాలని, తమ జీవనోపాధికి, భద్రత కల్పించాలని, చిన్న చిన్న తప్పిదాలకు పెద్ద జరిమానాలు విధించడం సరికాదని, తమకు సామాజిక భద్రతా చట్టం కావాలని ఆటో యూనియన్ నాయకులు నినాదాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విధానాలు కారణంగా రవాణారంగం కుదేలైందని అన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, టైర్లు, వాహనాలు విడి భాగాల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. జూలై ఒకటి నుండి కొత్తగా అమలు చేయాలనుకున్న మూడు చట్టాలు అనాగరికమన్నారు. సురక్ష -2023, భారతీయ సురక్ష సంహిత -2023, భారతీయ సాక్ష్య అధినియం -2023 చట్టాలు ఆటో రంగంలో ఉరితాళ్లన్నారు. ఈ నల్ల చట్టాలను అమలు చేయకుండా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరారు. కార్య క్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు యం సాంబశివరావు, కార్య వర్గ సభ్యులు ఆర్ దుర్గాప్రసాద్, షేక్ షబ్బీర్, పి సంజయ్ గోపి, ఆర్ మాధవరావు, ఎ కోటేశ్వర రావు, ఎస్ శ్రీనివాసరావు, వి కోటీ రెడ్డి, పఠాన్ భాషా, కె నాగార్జున, ఆర్ దుర్గాప్రసాద్, యం వేంకటేశ్వరరావు, ఎస్ మోహన్, ఎస్ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :డ్రైవర్ల మెడకు ఉరితాడుగా నిలిచిన ప్రమాదకరమైన మోటారు వాహన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ చట్టం అమల్లోకి వస్తే మోటారు రంగంలో పని చేసే డ్రైవర్లు, ఓనర్లకు మరణశాసనంగా మారుతుందని చెప్పారు. దుర్మార్గమైన ఈ చట్టాన్ని వ్యతిరేకించాలని కోరారు. అనకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే డ్రైవర్ అక్కడ నుంచి పారిపోతే పది సంవత్సరాల జైలు, పది లక్షలు జరిమానా విధించే అవకాశం ఉందని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, నాయకులు కె.కరుణాకరరావు హెచ్చరించారు. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాము, శివ, వీరరాజు, బాబుశర్మ, వెంకటేశ్వరరావు, బాష తదితరులు పాల్గొన్నారు.

4న దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్

ప్రజాశక్తి-గుంటూరు

నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌ను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ఈనెల 4వ తేదీన విద్యార్థి సంఘాలు తలపెట్టని ఎల్‌కెజి నుండి పిజీ వరకూ అన్ని విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బ్రాడీపేటలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బంద్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా క్యాదర్శి యం.కిరణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాజర్‌జీ, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు కరీం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలం అయ్యిందని, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. దాదాపుగా అన్ని రకాల అర్హత పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అదేమని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. నీట్ పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్రం తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో తెచ్చిన జిఒ 77ను రద్దు చేయాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. టి.ఐ.ఎస్.ఎఫ్ ముంబై, ఐఐటీ ముంబై, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వంటి అనేక విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలను ఆపాలన్నారు.పాఠశాలల మూసివేత అపాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని, కేంద్రం నిర్వహిస్తున్న అనేక అర్హత పరీక్షలను రాష్ట్రాలకు అప్పగించాలని తదితర డిమాండ్లతో జరుగుతున్న బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్, నాయకులు యశ్వంత్, భగత్ సింగ్, పద్మ, రూపస్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ నగర కార్యదర్శి శశి, అజయ్, బన్నీ, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు

జంబో హోర్డింగ్స్‌పై టిడిపి నేతల కన్ను

(మొదటి పేజీ తరువాయి)

కెమెరాలు, సిగ్నల్‌లైట్లు ఏర్పాటు చేస్తామని ట్రాఫిక్ పోలీసు అధికారులను నమ్మించారు. చాలా చోట్ల సిగ్నల్ లైట్లు లేవు. ఉన్నా అవి పనిచేయవు. అప్పట్లో ట్రాఫిక్ పోలీసులు సిగ్నల్ లైట్లకు సోలార్ విద్యుత్ వినియోగించే వారు. ఇప్పుడు హోర్డింగ్ సబ్ లీజు దారుడు కార్పొరేషన్ విద్యుత్‌ను యథేశ్చగా వినియోగిస్తున్నా ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. గాలులు, తుపాన్లు సమయంలోఈ హోర్డింగ్స్ విరిగి ప్రజలపై పడితే ప్రాణాలు పోవడంతోపాటు ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భారీగా సొమ్ముచెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనే విషయాన్ని నగరపాలక సంస్థ అధికారులు గ్రహించడంలేదు. గత ఎన్నికల ముందు ఈ హోర్డింగ్స్ వ్యవహారంపై అప్పటి మంత్రి విడదల రజని అభ్యంతరం వ్యక్తం చేశారు. వీటిని తొలగించాలన్నారు. తరువాత ఎన్నికల కోడ్ రావడంతో ఎవ్వరూ పట్టించుకోలేదు. ఈనేపధ్యంలో టిడిపి నాయకులు కార్పొరేషన్ అక్రమాలపై దృష్టిసారించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కార్పొరేషన్ అంశాలపై కమిషనర్, ఇతర అధికారులతో సమీక్ష చేశారు. కార్పొరేషన్ అక్రమాలపై ఆయన దృష్టిసారించారు. అలాగే నగరంలోని ఎమ్మెల్యేలు, టిడిపి కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లుకూడా కార్పొరేషన్ వ్యవహారాలపై పట్టుసాధించేందుకు ప్రయత్నిస్తున్నారు.

పిల్లల్ని గ్రంథాలయానికి తీసుకురండి

కెఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నీలిమ

ప్రజాశక్తి-తాడేపల్లి

చిన్నతనం నుంచే పిల్లలను గ్రంథాలయాలకు తీసుకురావడం అలవాటు చేయాలని కెఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో తాడేపల్లి అమరావతి ఐకాన్‌లో ఆదివారం రాత్రి నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. నీలిమ మాట్లాడుతూ సంస్కారవంతులు తయారు కావడానికి గ్రంథాల యాలు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రస్తుతం మారిన ఉరుకులు పరుగుల ప్రపంచంలో బిడ్డలు ఏమి చేస్తున్నారో తల్లిదండ్రులు గమనించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మా తరమంతా అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు ఉమ్మడి కుటుంబాల మధ్య పెరిగిన విధానాన్ని వివరించారు. ఇంగ్లీషు చదువులు వచ్చిన తరువాత తెలుగు భాష మాధుర్యాన్ని తెలుసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భాష గొప్పదనాన్ని తెలియజేయడంలో కూడా వెనుకబడి ఉన్నామని అసంతృప్తి వ్యక్తం చేశారు. సహజంగా పెద్దల అలవాట్లే పిల్లలకు వస్తాయని చెప్పారు. పెద్దలను గౌరవించాలనే భావం చిన్నతనం నుంచే నేర్పాలన్నారు. పిల్లలకు సమాజం పట్ల, తల్లిదండ్రుల పట్ల తమ బాధ్యతను గుర్తు చేయాలని తెలిపారు. సమాజ గమనాన్ని సరైన పథంలో పయనింపజేయడానికి ఓ లీడర్‌కు ఉండే లక్షణాలు చిన్నతనం నుంచే పిల్లలు అలవర్చుకునే విధంగా చూడాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పిల్లల కోసం రీడింగ్ సెక్షన్స్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ మానవ విలువలు రోజురోజుకూ తగ్గడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పుస్తక పఠనం ద్వారా ప్రపంచంలోని వివిధ దేశాల్లో జరుగుతున్న విషయాలు కళ్లకు కట్టినట్లు కనబడతాయని చెప్పారు. దేశంలో కులాలు, మతాల మధ్య చిచ్చు రాజేయడానికి కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం రూపుమాపడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోపక్క వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల కరోనా లాంటి భయాలు వెనుకాడుతానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చదవడంతో పాటు వివిధ రకాల కళలు



ప్రదర్శించడం ద్వారా కూడా జ్ఞానం సంపాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పలువురు మేధావులు, వివిధ రంగాల్లోని నిష్ణాతులు మాట్లాడుతూ పుస్తక పఠనం తగ్గడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఎంటిఎంసి బాలోత్సవం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రకాశం జిల్లా వేటపాలెంలో ఉన్న ప్రాచీన గ్రంథాలయం నేటికీ పుస్తక ప్రియులకు సేవలందిస్తుందని వివరించారు. గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలే చరిత్ర నిర్మాతలని, అటువంటి నిర్మాతలు తయారు కావడానికి జ్ఞానదీపాలుగా పుస్తకాలు తోడ్పడతాయని చెప్పారు. పుస్తకానికి మించిన మిత్రులు మరెవరూ లేరని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వివిధ అపార్టు మెంట్లు, వివిధ సంస్థల నుంచి వచ్చిన ప్రముఖులు మనోహరరెడ్డి సంధ్యారాణి, వెంకటేశ్వరరావు, ఇంజనీర్ ఎం.మురళీకృష్ణ, వి.రమ్య, భారతి, శివారెడ్డి పాల్గొన్నారు.





ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

డెంగీ రాకుండా జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు : డెంగీ వ్యతిరేక మాసోత్సవంలో గుంటూరులో చేపట్టిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కె.విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ డెంగీ నివారణే ఉత్తమ రక్షణ మార్గం అని, పరిసరాల పరిశుభ్రత పాటించటం అందరి బాధ్యత అని చెప్పారు. పరిసరాలలో నీటి నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. డెంగీని వ్యాపింప చేసే ఏడీస్ ఈజిప్టి దోమ మంచినీటిలో గుడ్లు పెడుతుందని, ఇది కేవలం తెల్లవారుజామునసే కుడుతుందన్నారు. కావున నీటి తొట్టెలు, కొబ్బరి చిప్పలు, త్రాగి పడేసిన టీ కప్పులు, రోళ్లు, పాత టైర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పూల కుండీలు, వాటర్ కూలర్లు, వీటిలో నిల్వ ఉన్న నీళ్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఒ కార్యాలయం నుండి నగరంపాలెంలోని మూడు బొమ్మల సెంటర్ వరకూ నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎన్‌సిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ ఏ.శ్రావణ్‌బాబు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కె.వి. సుబ్బరాజు, న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.లక్ష్మనాయక్, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయణం తదితరులు పాల్గొన్నారు.

డిఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు :డిఎస్సీ ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ సోషల్ పరీక్షలకు ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుండి ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు డి.మదుసూదనరావు ఒక ప్రకటనలో తెలిపారు.జులై 11 నుండి శిక్షణ ప్రారంభం అవుతుందని, ఈనెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 200 మంది అభ్యర్థులకు రెండు నెలలు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. శిక్షణతోపాటు, స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందిస్తామన్నారు. టెట్ క్వాలిఫై అయిన వారు మాత్రమే శిక్షణకు అర్హులన్నారు. టిటిసి మార్కులు, బి.ఎడ్ మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. అర్హులైన వారు బయోడేటా, టెన్త్, టిటిసి లేదా బి.ఎడ్ మార్కుల జాబితాలు, టెట్ మార్కుల జాబితా, కుల, ఆదాయ ధృవీకరణ (తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.1లక్షకు మించరాదు) పత్రాలు, ఆధార్, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, రెండు పాస్‌ఫోటో సైజ్ ఫోటోలతో గుంటూరు, రాజాగారితోటలోని బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇతర వివరా లకు 0863-2358071 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

గుంటూరులో 96.12 శాతం పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పెన్షనర్లకు ఉదయం 6 గంటల నుండే వారి ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రారంభం అయ్యింది. పించన్ల పంపిణీ నూరు శాతం పూర్తికి యాక్షన్ ప్లాన్ సిద్దం చేశామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకర్గ ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మహ్మద్ నసీర్‌తో కలిసి పట్టాభిపురం, ఆనందపేట తదితర ప్రాంతాల్లో పించన్ల పంపిణీ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో గతంలో ప్రతి నెల షుమారు రూ.17 కోట్లు పించన్ పంపిణీ చేస్తుండగా, ప్రస్తుతం పెరిగిన వెయ్యి రూపాయలతో కలిపి షుమారు రూ.25 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. నగరంలో 59,403 మందికిగాను రాత్రి 8 గంటల వరకూ 57,096 మందికి పించన్ అందించినట్లు కమిషనర్ తెలిపారు. కాగా కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కష్ణయ్య, వెంకట లక్ష్మీ, ఎంహెచ్ఓ మధుసూదన్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నోడల్ అధికారులు,

3న ఎఎన్‌యు ఐసెట్ పరీక్ష

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెల్ఫ్ సపోర్టు కేటగిరీలో భర్తీ చేయనున్న ఎంబీఏ కోర్సులకు ఈనెల 3వ తేదీన అర్హత పరీక్ష నిర్వహి స్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ జి. అనిత తెలిపారు. మధ్యాహ్నం 2గంటల నుంచి 4.30 వరకు వర్సిటీలోని జర్నలిజం విభాగంలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసిన వారు హాజరుకావాలని అనివార్య కారణాలవల్ల దరఖాస్తు చేయలేని వారు కూడా వచ్చి దరఖాస్తు చేసుకుని పరీక్ష రాసే అవకాశాన్ని కల్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు పరిగణలోకి తీసుకోవాలని డాక్టర్ అనిత సూచించారు. ఈ పరీక్ష ద్వారా విశ్వవిద్యాలయంలో ఎంబీఏ జనరల్, ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఎంబీఏ టూరిజం ట్రావెల్ మేనేజ్మెంట్, ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ , ఎంబీఏ మీడియా మేనేజ్మెంట్, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్మెంట్, ఎం సి ఎ కోర్సులలో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న కొమ్మెజు శ్రీనివాసరావు

జీవో నంబర్ 117 ను తక్షణం రద్దు చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లిరూరల్

ప్రాథమిక విద్యా వ్యవ స్థకు ప్రతిబంధకంగా మారిన జీవో నంబర్ 117ను తక్షణం రద్దు చేయాలని, ఉన్నత పాఠశాలలో తెలుగు మీడియం ను సమాంతరంగా ఇంగ్లీష్ మీడియంతో పాటు కొనసాగించాలని ప్రభుత్వాన్ని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మెజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పల్నాడు జిల్లా యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జీవో అమలుతో గ్రామాల్లో 3,4,5 తరగతులు లేకుండా పోయా యని, ఎక్కువ మంది డ్రాప్స్ గా మారారని అన్నారు. 70 శాతం ప్రాథమిక పాఠశాలలు కేవలం 1,2 తరగతులకే పరిమితమయ్యాయని, అవి ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాల 1 నుండి 5 తరగతులు ఉండి ఐదుగురు ఉపాధ్యాయులతో ఉండేలా నూతన ప్రభు త్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉందని అన్నారు. హై స్కూల్ ప్లస్ ఏర్పాటు చేసిన చోట ఇంటర్ క్లాసులు బోధించేందుకు అవసరమైన పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి. విజయ సారథి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. యుటిఎఫ్ ఏర్పడి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా కాకినాడలో స్వర్ణోత్సవ వేడు కలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నరసరావుపేటలో యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నిర్మి స్తున్నామని విరివిగా విరా ళాలు ప్రక టించాలని కోరారు. డీఈవో కార్యాలయంలో ఫైల్స్ పరిష్కా రంలో తాత్సారం జరుగుతుందని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా కార్యాలయ సిబ్బంది వైఖరిలో మార్పు రాలేదన్నారు. యుటి ఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మీ నారాయణ, పోతులూరయ్య, జిల్లా కార్యదర్శి చిన్నం శ్రీనివాసరావు, కిషోర్ కుమార్, జిల్లా సహాధ్యక్షు రాలు భాగే శ్వరిదేవి, జిల్లా కోశాధి కారి జె.వాల్యానాయక్, జిల్లా ఆడిట్ కన్వీ నర్ షేక్ జమార్, జిల్లా కార్యదర్శులు రవిబాబు, అజయ్ కుమార్, స్వామి, నాగేశ్వరరావు, ప్రకాశరావు, ఎ.శ్రీను , కాశిం పీరా పాల్గొన్నారు.

పల్నాడు విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణానికి విరాళంగా వృద్ధాప్య పింఛన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



లక్ష్మీశ్వరరెడ్డికి విరాళం అందజేస్తున్న షేక్ హుస్సేన్ సా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కోటప్పకొండ రోడ్డులో నిర్మా ణంలో ఉన్న పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ భవన నిర్మా ణానికి వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయ కులు షేక్ హుస్సేన్ సా సోమవారం తనకు వచ్చిన సామాజిక పెన్షన్ నగదు నుండి రూ.5 వేలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళం అందజేశారు. ఈ విషయాన్ని విజ్ఞాన కేంద్రం కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి తెలిపారు. సత్తెన పల్లి మండలం, ఫణిదం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ సా వ్యవసాయ కార్మిక సంఘంలో పని చేస్తూనే సైకిల్ మెకా నిక్ గా పని చేసేవారన్నారు. 85 ఏళ్ల వయసులో కడు పేదరి కంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన వృద్ధాప్య పిం ఛన్ డబ్బును విరాళంగా ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. హుస్సేన్ సా మాట్లాడుతూ తన భార్య మస్తాన్ బి జ్ఞాపకార్థం ఈ విరాళం అందజేయడం తనకు సంతోషంగా ఉందన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు కొరటాల సత్యనారాయణ

18 వర్ధంతి సందర్భంగా సిపిఎం నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆదర్శ కమ్యూనిస్టు నేత కొరటాల సత్యనారా యణ అని, నేటి తరం కమ్యూనిస్టులకు ఆయన స్ఫూర్తి అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. కొరటాల సత్యనారాయణ 18 వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణం లోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉద్యమాల బాట పట్టి పీడిత వర్గ ప్రజల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని, భూమి లేని పేదలకు భూమిని పంపిణీ చేయాలని పోరాట బాట పట్టారన్నారు. పీడిత ప్రజలు, కార్మికవర్గ సంక్షేమం కోసం పోరాటాలు చేసే సంఘాలకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చేవారని గుర్తుచేశారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా శ్రామిక వర్గ ప్రజల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడారని కొనియాడారు. నాగార్జున సాగర్ నిర్మాణానికి అనేక ఉద్యమాలకు ఊపిరి పోసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సిపిఎం నాయకులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నిరాడంబర జీవితం గడిపారని, ప్రజా పోరాటాలు చేసి జైలు జీవితం అనుభవించా౯న్నారు. రేపల్లె ప్రాంతంలోని చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా జరిగిన భూపోరాటంలో, పేదల స్వాధీ నంలో ఉన్న బంజరు భూముల పోరాటంలో కొరటాలది ప్రత్యేక స్థానమన్నారు. నాయకులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక పత్రిక నడత, నడవడికలో ఆయన సూచనలు, సల హాలు మర వలేనివన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.రవి బాబు, టి శ్రీనివాసరావు, డి శివ కుమారి, జి మల్లేశ్వరి, ఎస్ ఆంజనేయ నాయక్, కె.హనుమంతరెడ్డి, పేరు బోయిన వెంకటేశ్వర్లు, షేక్ సిలార్ మసూద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-యడ్లపాడు



కొరటాల సత్యనారాయణ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కొరటాల సత్యనారాయణ జీవిత చరిత్ర ఉద్యమకారులకు దిక్సూచి లాంటిదని రాష్ట్ర రైతాంగ, ప్రజాకళల రాష్ట్ర బాధ్యుడు నూతలపాటి కాళిదాసు అన్నారు. స్థానిక పిఆర్ విజ్ఞాన కేంద్రంలో కొరటాల సత్యనారాయణ సంస్మరణ సభ జరిగింది. మండల రైతు నేత జి.హరిబాబు అధ్యక్షత వహించారు. కొరటాల చిత్రపటానికి సీనియర్ నేత నంబూరు యలిశయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. పల్నాడు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కారుచోల రోశయ్య, జరుగుల శంకరరావు,ఎన్. విజయలక్ష్మి, కె.రామారావు పాల్గొన్నారు.

చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపండి

సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో కక్ష సాధింపు రాజకీయాలకు స్వస్తి పలికామని, అటువంటి చర్యలకు ఎక్కడా పాల్పడానికి వీలులేదని పదేపదే చెబుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పూర్తి విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్ విమర్శించారు. నరసరావుపేట పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం సిఐటియు ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి హనుమంత రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కూడా ఇదే మాదిరి చిరుద్యోగులపై వేధింపులకు పాల్పడిందని, సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి ఉద్యోగుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చిరు ఉద్యోగుల పట్ల అవలంబించిన విధానాలే ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా అవలంబిస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో టిడివి, జనసేన నాయకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, వీరిని అదుపు చేయడంలో స్థానిక ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారా లేక వెనుకనుండి ప్రోత్సహిస్తున్నారా అనే అనుమానం కలుగుతోందన్నారు. చిలకలూరిపేట మండలం గంగన్నపాలెంలో వారం రోజుల క్రితం అంగన్వాడీ టీచర్ పై



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.ఆంజనేయ నాయక్

వే ధి ం వు ల కు ఎా ల ్ప డి రాజీనామా చేసే వరకు తీసుకు వచ్చారని ప్రస్తుతం అదే గ్రామంలో ఏసు మరియమ్మ అనే అంగన్వాడీని రాజీనామా చేయాలని 10 మంది మహిళలు దాడికి పాల్పడ్డారని ఇదంతా టిడిపి జనసేన వర్గీ యులకు ఉద్యోగాలు కట్ట బట్టేందుకే ఈ విధంగా దౌర్జ న్యాలకు పాల్పడు తున్నారని మండి పడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిరు ఉద్యోగులపై వేధింపులు ఆపాలని, లేనిపక్షంలో చూస్తూ ఊరు కునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వ చిరు ఉద్యోగులపై వేధింపులకు పాల్పడడంపై దీనికి సంబంధించి చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, పేరుబోయిన వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాసరావు, షేక్ సిలార్ మసూద్, ఎం.హరి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఏసు మరియమ్మను పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు



అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

'మీ కోసం' కు 76 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన మీకోసం (ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన) కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి 76 ఫిర్యాదులు అందినట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్ తెలిపారు. మీకోసం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆయా సమస్యలపై తిరిగి మళ్లీ ఫిర్యాదులు రాకముందే త్వరితగా తన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వివిధ అవసరాలపై ఆర్టీసీ ప్రాంగణంలోకి వచ్చే ప్రజలకు ప్రయాణికులకు బస్టాండ్ లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ కేశ్ బి లత్కర్ అన్నారు. సోమవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుతో కలిసి నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలను సోమవారం తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న మురుగునీటిని తక్షణమే తొలగించలని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర రెడ్డిని ఆదేశించారు.



వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వైద్యో నారాయణో హర్ణి అని పెద్దలు చెప్పినట్లు ప్రాణాపాయం నుండి ప్రజలకు రక్షణ కల్పించడంలో వైద్యులు కనిపించే దైవంలా పనిచేస్తారని లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి పట్టణ నూతన అధ్యక్షులు లయన్ పొన్నెకంటి కిషోర్ కుమార్ అన్నారు.డాక్టర్స్ డే ను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్. కొఠారు సత్యనారాయణ, డాక్టర్. సుష్మ, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్. పాలేటి నవీన్ కుమార్, డాక్టర్ రాహుల్, డాక్టర్. బాజీబాబు, డాక్టర్ కృష్ణమాచార్యులను దుశ్శాలువా పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ వీరాంజనేయులు, కోశాధికారి లయన్ బి.రోశయ్య, సీనియర్ సభ్యులు లయన్ మంచికంటి వెంకటేశ్వరరావు, లయన్ తవిటి భావనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మాచర్ల

ప్రతి ఒక్కరు ఒక మొక్కను పెంచి పర్యావరణ రక్షణకు పాటుపడాలని రోటరి క్లబ్ డిప్యూటి గవర్నర్ డాక్టరు కోండవీటి రామకోటయ్య అన్నారు. సోమవారం రోటరి క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్లందరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరు రామకోటయ్య మాట్లాడుతూ వైద్యులు అందరు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాల్సిందిగా పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రోటరి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కోండవీటి క్రిష్ణకుమారి, నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మీ, తుమ్మల రాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- వినుకొండ



చైతన్య స్రవంతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న డాక్టర్స్‌ను కలిసి శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గుమ్మడి వెంకటేశ్వర్లు, డాక్టర్ దస్తగిరి, డాక్టర్ గోగినేని సాంబశివరావు, డాక్టర్ చిన్నపరెడ్డి, డాక్టర్ ఇన్నారెడ్డి, డాక్టర్ కుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సిపిఎం నేత కొరటాల ఆశయాలను కొనసాగించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు - జిల్లాలో ఘననివాళి


ప్రజాశక్తి-గుంటూరు

సిపియం మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కొరటాల సత్యనారాయణ ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. సోమవారం బ్రాడీపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో కొరటాల సత్యనారాయణ 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో పాశం రామారావు మాట్లాడుతూ కొరటాల సత్యనారాయణ చిన్న వయస్సులోనే ఉన్నత పాఠశాలలో డిటెంన్షన్ పద్ధతికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, గుంటూరు ఎ.సి. కళాశాలలో విద్యార్థి ఉద్యమంలో పనిచేశారన్నారు. సిపియం రేపల్లె తాలుకా కార్యదర్శిగా, గుంటూరు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ఉద్యమాన్ని బలోపేతం చేశారన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, చేనేత కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించారన్నారు.చల్లపల్లి జమిందారీ భూములు పేదలకు పంపిణీ చేయాలని, రొంపేరు బంజరు భూములు పేదలకు పంచాలని, నాగార్జున సాగర్ నిర్మాణం చేయాలని పోరాటాలు నడిపారు.కొరటాల భూస్వామ్య కుటుంబంలో జన్మించి, నిరంతరం పేదల సమస్యల పరిష్కారానికి కషి చేశారన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ధోరణి వల్ల భారత రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని, దేశంలో మైనార్టీలలో అభద్రత పెరుగుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో కొరటాల స్పూర్తితో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపియం జిల్లా నాయకులు ఎమ్.ఎ.చిష్టీ, ఈమని అప్పారావు, బైరగాని శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, ఖాశిం షహీద్, కిరణ్, వై.కృష్ణకాంత్, సాంబశివరావు, ఎ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తాడేపల్లి** :వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, చేనేత కార్మిక సంఘం పార్టీ అప్పగించిన ఏ బాధ్యత చేపట్టినా తనదైన శైలిలో కొరటాలు ప్రజా ఉద్యమాలు నిర్వహించారని పలువురు వక్తలు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, ఉమ్మడి ఎపి పూర్వపు కార్యదర్శి కొరటాల సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా సోమవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో ఆయన చిత్రపటానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ రూరల్ కార్యదర్శులు బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, వేముల దుర్గారావు, సోలా ముత్యాలరావు, వై.బర్నబస్, డి.విజయబాబు, కె.వెంకటరయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఫిరంగిపురం : పొనుగుపాడులో సిపిఎం నేత కొరటాల సత్యన్నారాయణ చిత్ర



గుంటూరులో మాట్లాడుతున్న పాశం రామారావు




తాడేపల్లిలో

పటానికి మండల రైతు సంఘ నాయకులు హరిబాబు, సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్వలి, రైతు సంఘ నాయకులు వై నాగేశ్వరరావు, షేక్ ఖాజా మస్తాన్ వలి, జి వి రావు తదితరులు నివాళులర్పించారు. **ప్రజాశక్తి మంగళగిరి** : సిపిఎం అగ్ర నాయకులు కొరటాల సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా సోమవారం సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో కొరటాల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, సిఐటియు జిల్లా నాయకులు నన్నపనేని శివాజీ, మురళి తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - పెదనందిపాడు** : పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞానకేంద్రంలో కొరటాల చిత్రపటానికి కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట శివరావు, కౌలు రైతు సంఘం నాయకులు చుక్కా యానాదులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



పొనుగుపాడులో



పెదనందిపాడులో



మంగళగిరిలో

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

రజక వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని, కూటమి ప్రభుత్వం బీసీ తరగతులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు కోరారు. మండూరు వెంకట నరసయ్య అధ్యక్షతన సోమవారం గుంటూరు నగరం కష్ణనగర్‌లో సంఘం గుంటూరు నగర ద్వితీయ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ హామీని అమలు జరిపి తమ చిత్తశుద్ధిని నిరూ పించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాగోలు శ్రీనివాస్, వెంపాడ చిన్న కొండయ్య (సీతయ్య) ప్రసంగించారు.అనంతరం నగర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా మండూరు వెంకట నరసయ్య, అధ్యక్ష, కార్యదర్శులుగా బెండమూరి లంకకైలాసం, పేరుపాలెం రాంబాబు, కోశాధికారిగా అద్దంకి సాంబశివరావు, ఉపాధ్యక్షు లుగా పెద్దలంక సాంబశివరావు, బండి నాగేశ్వరరావు, బల్లగిరి శివరామయ్య, వి.ఆంజ నేయులు, సహాయ కార్యదర్శిగా కోరుకొండ భాస్కరరావు, బెండమూరి లంక సుబ్రహ్మ ణ్యం, వెంకటేశ్వరరావు, సభ్యులుగా సత్తెనపల్లి శ్రీను, ఒలుపు సుబ్బారావు, తలు పుల నాగభూషణం, మునిపాక నాగరాజు, మామిడికొదురు శ్రీను, జి.వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న వల్లభాపురం వెంకటేశ్వరరావు

మోటూరు ఉదయం ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి

కంప్యూటర్ శిక్షణ పూర్తైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

మోటూరు ఉదయం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే సేవా కార్యక్రమాలు నిర్వహిసు న్నామని, భవిష్యత్తులో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి తెలిపారు. ఆదివారం ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండ మోటూరు ఉదయం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం డి రమాదేవి మాట్లాడారు. మే 1వ తేదీ నుండి విద్యార్థినీ, విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం ట్రస్ట్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వేసవి సెలవులలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ కోర్సులు శిక్షణా శిబిరాన్ని నిర్వహించామన్నారు. తాడేపల్లి మండల పరిధి లోని కొలనుకొండ, తాడేపల్లి పట్టణంలోనూ, గుంటూరు కేంద్రంలోనూ కంప్యూటర్ కోర్సుల శిక్షణ ఇవ్వడం జరిగిం దన్నారు. ప్రస్తుతం చదువుతోపాటు విద్యార్థులకు కంప్యూ టర్ శిక్షణ చాలా అవసరం అని అన్నారు. పాఠశాలల్లోనూ, కళాశాలలో చదివే విద్యార్థు లను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు నైపుణ్యం పెంపొం దించు కునేందుకు ఈ కంప్యూటర్ శిక్షణ తోడ్ప డుతుందన్నారు. రాబోయే రోజు లలో ఆది వారాలలో కంప్యూటర్ శిక్షణను మోటూరు ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు లైబ్రరీ, కథలు చెప్పుకుందాం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె అన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ కంప్యూటర్ శిక్షణ తరగతులలో శిక్షణ తీసుకొని, తమ తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు జి అమలాశ్రీ, శ్రీదేవి, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో డి రమాదేవి తదితరులు

3, 4 తేదీల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

మెయిన్ పంపింగ్‌లైన్ల మీద గుర్తించిన లీకులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనుల కారణంగా 3, 4 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. సంగం జాగర్లమూడి హెడ్ వాటర్ వర్క్స్ నుండి గుంటూరు నగరానికి త్రాగునీరు సరఫరా చేసే 685 ఎం.ఎం. డయా సిఐ పంపింగ్ మెయిన్ లైన్‌పై ఫిల్టరేషన్ ప్లాంట్ వద్ద ఏర్పడిన లీకు వలన త్రాగునీరు వధా అవుతుందని, లీకు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాల్సి ఉందన్నారు. పనుల కోసం సంగం జాగర్లమూడి ఫిల్టరేషన్ ప్లాంట్ పూర్తిగా నిలుపుదల చేయాలని, కావున 3వ తేదీ ఉదయం సరఫరా తర్వాత పనులు చేపడతారన్నారు. బుధవారం సాయంత్రం, గురువారం ఉదయం వరకు నగరంలోని నాజ్ సెంటర్ రిజర్వాయర్ పరిధిలోని 5,7 డివిజన్లలోని నాజ్ సెంటర్, గుంటూరువారి తోట, పొత్తూరువారి తోట, గణేష్‌రావు పేట, కొత్తపేట, రాజాగారితోట, రామిరెడ్డితోట 1 నుండి 8 లైన్లు, గంటలమ్మ చెట్టు, చౌత్రా సెంటర్, పూల మార్కెట్, ఎల్బినగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు.

ఎడిసి ఛైర్‌పర్సన్‌గా లక్ష్మీ పార్థసారథి

ప్రజాశక్తి - తుళ్లూరు



అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎడిసి) ఛైర్ పర్సన్‌గా డి లక్ష్మీపార్థసారథి సోమవారం ఎడిసి కార్యాల యంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ ఉన్నతా ధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వివిధ విభాగాల అధిపతులతో సమావేశమై ప్రస్తుతం అమరావతిలోని నిర్మాణాల పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో సంస్థ ముఖ్య ఇంజినీరు సీహెచ్ ధనుంజయ్, సూపరిండెంట్ ఇంజినీరు భాస్కర్, సిఎవో ఉమామహేశ్వరి, ఉద్యాన అధికారి హరిప్రసాద్ ఉన్నారు.



మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

ఇసుక వెంటనే విడుదల చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

ఇసుకను తక్షణమే విడుదల చేసి, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంజీవయ్య నగర్‌లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ డొంకరోడ్డు జోన్ సదస్సులో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సంక్షేమ బోర్డులో పెండింగ్ క్లెయిమ్స్‌ని తక్షణమే పరిష్కరించాలని, రాజధాని నిర్మాణంలో స్థానిక కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు.సిఐటియు నగర తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇసుక తక్షణమే అందరికీ అందుబాటులో కి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విమల్ కుమార్, సారధి సత్యనారాయణ, వాసు, శివయ్య ,రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

కారు ప్రమాదంలో కంతేరు సర్పంచ్ మహేష్ దుర్మరణం

ప్రజాశక్తి-మంగళగిరి



కారు ప్రమాదంలో తాడికొండ మండలం కంతేరు గ్రామ సర్పంచి బెజ్జం మహేష్ దుర్మరణం చెందారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం హనుమాన్ జంక్షన్‌కు కారులో వెళ్తుండగా మంగళగిరిలోని తెనాలి ఫ్లై ఓవర్ వద్ద కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మహిళకు, సుమారు నాలుగేళ్ల పాపకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన చూసిన స్థాని కులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వెళ్లారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసు కున్నారు. ఈ సంఘటనపై రూరల్ ఎస్సై జె.క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా.. బాలుడు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



గుంజి ప్రవీణ్ కుమార్

ఈత సరదా బాలుడు ప్రాణం తీసింది. ఈత కోట్టేందుకు వెళ్ళి చెరువులో పడి మృతి చెందాడు. సత్తెన పల్లి పట్టణంలో జరిగిన. ఈ ఘటనలో గుంజి ప్రవీణ్ కుమార్ (10) మృతి చెందాడు. తోటి పిల్లలతో కలిసి ఈతకు వెళ్ళటంతో ఈ ప్రమాదం జరిగింది. అచ్చెంపేట కు గుంజి రాంబాబు తిరుపతమ్మలు కూలి పనులు కోసం ఏడాదిన్నర క్రితం సత్తెనపల్లి కి వలస వచ్చారు. సత్తెనపల్లి పట్టణంలోని 6వ వార్డులో ఉంటున్న అత్తారింటి సమీపంలో నివాసం ఉంటున్నారు . రాంబాబు భవన నిర్మాణ కార్మికుడు గా పని చేస్తుండగా తిరుపతమ్మ కూలీ పనులు చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటున్నారు.కుమార్తె అమత వర్షం 7వతరగతి చదువుతుండగా కుమారుడు ప్రవీణ్ కుమార్ 4వతరగతి చదువుతున్నాడు.. ఆదివారం పాఠశాలకు సెలవు కావటంతో తోటి పిల్లలతో కలిసి సత్తెనపల్లి స్టేషన్ రోడ్డు లో ఉన్న తారక రామాసాగర్ లో ఈతకు కొట్టేందుకు వెళ్ళారు. పిల్లలు ఈత కొట్టే క్రమంలో బాలుడు బురదలో కూరుకు పోయాడు. పిల్లలు భయపడి ఎవరికి చెప్పలేదు. కొడుకు ప్రవీణ్ కుమార్ కనపడక పోవడంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తోలుత కిడ్నాప్ కేసు నమోదు చేశారు. పట్టణ డిఎస్పీ గుర్నాథ్ బాబు సిఐ శ్రీనివాసరావు లు దర్యాప్తు చేపట్టారు. పిల్లలను విచారించారు. ఈతకు వెళ్ళిన విషయం చెప్పటంతో తారకరామ సాగర్ వద్దకు వెళ్ళారు. బురదలో కూరుకుపోయిన బాలుడు మృతదేహాన్ని గుర్తిం చారు. పోస్టు మార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తండ్రి రాంబాబు ఫిర్యాదు మేరకు సిఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

3.5 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -మంగళగిరి



అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మంగళగిరి నగ రంలోని ఎయిమ్స్ ఆస్పత్రి సమీపంలో గంజాయి విక్ర యిస్తున్న గరిక శ్రీనివాస రావును అరెస్ట్ చేసి మూడున్నర కిలోల(3.5) గంజాయిని స్వాధీన పరుచుకున్నట్లు మంగళగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వినోద్ కుమార్ తెలిపారు. తాడేపల్లి , అంబేద్కర్ సెంటర్ కు చెందిన గరిక శ్రీనివాసరావు ఎయిమ్స్ ఆసుపత్రి సమీపంలో చిన్నచిన్న పొట్లాలు గ కట్టి విక్రయిస్తున్న సమయంలో ఆదివారం రాత్రి అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. పట్టణ ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేసేలా చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్ అన్నారు. సోమవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుతో కలిసి నరసరావుపేట మండలంలోని ఇక్కుర్తి, అల్లూరు వారిపాలెం గ్రామాలలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 2,80,000 మంది పైచిలుకు లబ్ధి దారులు ఉన్నారని వారికి సంబంధించి రూ 190 కోట్లు నిధులను శనివారం డ్రా చేసినట్లు చెప్పారు. పెంచిన పింఛన్లను గత 3 నెలల అరియర్స్ తో కలిపి నేడు అందజేయడం జరుగుతుందని ,వితంతువులు, వయోవృద్ధులకు, ఇతర లబ్ధిదారులకు, అంగవైకల్యం కలిగిన వారికి పెంచిన పింఛన్లు సిబ్బంది జాగ్రత్తగా పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి పింఛను పం పిణీ ప్రారంభించామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారం ఎంత ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లను అరియర్స్ తో సహా కలిపి అందజేయడం జరిగిందన్నారు.



ఇక్కుర్తి గ్రామంలో దివ్యాంగునికి పెన్షన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు.



పింఛన్ల పంపిణీ ఒక చరిత్ర: ఎమ్మెల్యే జీవీ

ప్రజాశక్తి-వినుకొండ

చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేలు పెన్షన్ను 4000లకు ఒకేసారి పెంచి మూడు నెలల బకాయి కలిపి 7000 పెన్షన్ సీఎం హెూదాలో నేరుగా లబ్ధిదారుల వద్దకు వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం దేశంలోని ఒక చరిత్రని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శావల్యాపురంలో ఆయన ప్రారంభించారు. అలాగే వినకొండ పట్టణంలోని 12వ వార్డు అంబేద్కర్ కాలనీ, నూజెండ్లలో పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు , నియోజవర్గ జనసేన సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్ లు పంపిణీ చేశారు.



పిడుగురాళ్ళలో 95శాతంపైగా పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మెదటి రోజు సోమవారం పట్టణంలో 95శాతం పైగా పూర్తిఅయినట్లు అధికారులు తెలిపారు.పట్టణంలోని పలు వార్డులలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది అవ్వతాతలు ముఖాల్లో నేడు చిరునవ్వు కని పిస్తోం దన్నారు. ఎమ్మెల్యే యరపతినేని మాట్లడుతూ గాడితప్పిన రాష్ట్రన్ని దారిలో పెట్టడం చంద్రబాబుకే సాధ్య మన్నారు.

అవ్వతాతల సంక్షేమం టిడిపితోనే

ప్రజాశక్తి-మాచర్ల

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అవిర్భావంతోనే సంక్షేమానికి పెద్దపీట పడిందని ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక 13వ వార్డలో పెన్షన్ పంపిణి కార్యక్రమాన్ని ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి వారు తమ అనుచరులకు నకిలి సర్టిఫికేట్స్ పెట్టి పెన్షన్స్ తీసుకుంటున్నారని, వాటిని అధికారులతో విచారించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. సర్టిఫికేట్స్ జారి చేసిన వారిపై కూడ చర్యలు తప్పవని హెచ్చ రించారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్లకు పునాది టిడిపి

ప్రజాశక్తి-పెదకూరపాడు

సామాజిక పెన్షన్లకు పునాది వేసింది తెలుగుదేశం పార్టీ అని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తెలిపారు. పెదకూరపాడు లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే పెన్ష న్లను పంపిణీ చేశారు.

పెన్షన్ పెంపు హామీ నెరవేర్చాం

ప్రజాశక్తి-బెల్లంకొండ

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ ఇచ్చిన సామాజిక పింఛన్ పెంపు హామీని నెరవేర్చామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీని అధి కారులు ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. మండలం లోని చంద్రాజుపాలెంలో పింఛన్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. స్వయంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెంచిన పింఛన్‌ను అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివి

ప్రజాశక్తి-క్రోసూరు

ఐదు మండల కేంద్రాల్లోనూ, ఇరవై గ్రామాల్లో స్వయంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెంచిన పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ పింఛన్ల పెంపు పేటెంట్ తెలుగుదేశం దేనని అన్నారు. నియోజకవర్గంలో పింఛన్‌దారులకు దాదాపు 30 కోట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.. .

పండుగల సామాజిక పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-విజయపురిసౌత్

సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మాచర్ల నియోజకవర్గంలో పండుగల నిర్వ హించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఈ కార్యక్రమాన్ని వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రారంభించారు. అనంతరం మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో లబ్ధిదారులకు పింఛన్ అంద జేశారు. దుర్గి, కారంపూడి, రెంటచింతల మండ లాలలో పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

94 శాతం పింఛన్ నగదు పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకొనేలా ఉదయం 6 గంటల నుండి పింఛన్ నగదు పంపిణీని గ్రామాలలో చేపట్టినట్టు ఎంపీడీవో ఏవి రంగనాయకులు తెలిపారు. ఈపూరు, కొచ్చర్ల,అంగలూరు, ముప్పాళ్ళ గ్రామాలలో ఎమ్మార్వో దిలీప్ కుమార్, ఎంపీడీవో ఏవి రంగనాయకులు టిడిపి ప్రభుత్వం పెంచిన పింఛను నగదును లబ్ధిదారులకు వివరిస్తూ నగదును అందజేశారు. సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ రాత్రి 7 గంటల తర్వాత కూడా నగదు పంపిణీ కార్యక్రమం కొనసాగిందన్నారు . మొత్తం మండలంలో 6537 మంది లబ్ధిదారులు ఉన్నారని వారిలో 416 మంది లబ్ధిదారులకు పింఛను నగదు నేడు అందజేస్తామన్నారు. ఆయా గ్రామాల్లో సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు పింఛన్ నగదును లబ్ధిదారులకు అందజేశారు .

పింఛన్లు పంపిణీ చేసిన కన్నా నాగరాజు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఫించన్లు పంపిణీ చేశారు. గోళ్ళపాడు,లంకెలకూరపాడు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సత్తైనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తనయుడు మాజీ మేయర్ కన్నా నాగరాజు పాల్గొని ఫించన్లు పంపిణీ చేశారు.

రొంపిచర్ల మండలంలో..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పెన్షన్లు పంపిణీ కార్యక్రమం రొంపిచర్ల మండలంలో అట్టహాసంగా జరిగింది. మండలంలో అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామా లలో గ్రామకార్యదర్శులు, గ్రామ సచివాలయాల సిబ్బంది రాత్రి వరకు ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో దివ్యాంగుల కార్పోరేషన్ మాజీ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారం భించారు. మండలంలో కర్లకుంటలో, సంతగుడిపాడు లో, వి.రెడ్డిపాలెంలో, కొనకంచివారిపాలెంలో పెన్షన్ల పం పిణీ కార్యక్రమం జరిగింది.

రేషన్ పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రేషన్ పంపిణీ పారదర్శకంగా జరగాలని రేషన్ పంపిణీలో అవకతవకలకు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. సోమవారం నరసరావుపేట పట్టణంలోని బరంపేట వద్ద సంచార వాహనంలో రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. లబ్ధిదారులకు త్వరితగతిన రేషన్ సరుకులను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ సిబ్బంది కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు ప్రమాదంలో కంతేరు సర్పంచ్ మహేష్ దుర్మరణం

ప్రజాశక్తి-మంగళగిరి



కారు ప్రమాదంలో తాడికొండ మండలం కంతేరు గ్రామ సర్పంచి బెజ్జం మహేష్ దుర్మరణం చెందారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం హనుమాన్ జంక్షన్‌కు కారులో వెళ్తుండగా మంగళగిరిలోని తెనాలి ఫ్లై ఓవర్ వద్ద కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మహిళకు, సుమారు నాలుగేళ్ల పాపకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన చూసిన స్థాని కులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి వెళ్లారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసు కున్నారు. ఈ సంఘటనపై రూరల్ ఎస్సై జె.క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా.. బాలుడు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్


గుంజి ప్రవీణ్ కుమార్

ఈత సరదా బాలుడు ప్రాణం తీసింది. ఈత కోట్టేందుకు వెళ్ళి చెరువులో పడి మృతి చెందాడు. సత్తెన పల్లి పట్టణంలో జరిగిన. ఈ ఘటనలో గుంజి ప్రవీణ్ కుమార్ (10) మృతి చెందాడు. తోటి పిల్లలతో కలిసి ఈతకు వెళ్ళటంతో ఈ ప్రమాదం జరిగింది. అచ్చెంపేట కు గుంజి రాంబాబు తిరుపతమ్మలు కూలి పనులు కోసం ఏడాదిన్నర క్రితం సత్తెనపల్లి కి వలస వచ్చారు. సత్తెనపల్లి పట్టణంలోని 6వ వార్డులో ఉంటున్న అత్తారింటి సమీపంలో నివాసం ఉంటున్నారు . రాంబాబు భవన నిర్మాణ కార్మికుడు గా పని చేస్తుండగా తిరుపతమ్మ కూలీ పనులు చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటున్నారు.కుమార్తె అమత వర్షం 7వతరగతి చదువుతుండగా కుమారుడు ప్రవీణ్ కుమార్ 4వతరగతి చదువుతున్నాడు.. ఆదివారం పాఠశాలకు సెలవు కావటంతో తోటి పిల్లలతో కలిసి సత్తెనపల్లి స్టేషన్ రోడ్డు లో ఉన్న తారక రామాసాగర్ లో ఈతకు కొట్టేందుకు వెళ్ళారు. పిల్లలు ఈత కొట్టే క్రమంలో బాలుడు బురదలో కూరుకు పోయాడు. పిల్లలు భయపడి ఎవరికి చెప్పలేదు. కొడుకు ప్రవీణ్ కుమార్ కనపడక పోవడంతో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తోలుత కిడ్నాప్ కేసు నమోదు చేశారు. పట్టణ డిఎస్పీ గుర్నాథ్ బాబు సిఐ శ్రీనివాసరావు లు దర్యాప్తు చేపట్టారు. పిల్లలను విచారించారు. ఈతకు వెళ్ళిన విషయం చెప్పటంతో తారకరామ సాగర్ వద్దకు వెళ్ళారు. బురదలో కూరుకుపోయిన బాలుడు మృతదేహాన్ని గుర్తిం చారు. పోస్టు మార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తండ్రి రాంబాబు ఫిర్యాదు మేరకు సిఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

3.5 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -మంగళగిరి



అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మంగళగిరి నగ రంలోని ఎయిమ్స్ ఆస్పత్రి సమీపంలో గంజాయి విక్ర యిస్తున్న గరిక శ్రీనివాస రావును అరెస్ట్ చేసి మూడున్నర కిలోల(3.5) గంజాయిని స్వాధీన పరుచుకున్నట్లు మంగళగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వినోద్ కుమార్ తెలిపారు. తాడేపల్లి , అంబేద్కర్ సెంటర్ కు చెందిన గరిక శ్రీనివాసరావు ఎయిమ్స్ ఆసుపత్రి సమీపంలో చిన్నచిన్న పొట్లాలు గ కట్టి విక్రయిస్తున్న సమయంలో ఆదివారం రాత్రి అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. పట్టణ ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా


ఇక్కుర్తి గ్రామంలో దివ్యాంగునికి పెన్షన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు.

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేసేలా చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్ అన్నారు. సోమవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుతో కలిసి నరసరావుపేట మండలంలోని ఇక్కుర్తి, అల్లూరు వారిపాలెం గ్రామాలలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 2,80,000 మంది పైచిలుకు లబ్ధి దారులు ఉన్నారని వారికి సంబంధించి రూ 190 కోట్లు నిధులను శనివారం డ్రా చేసినట్లు చెప్పారు. పెంచిన పింఛన్లను గత 3 నెలల అరియర్స్ తో కలిపి నేడు అందజేయడం జరుగుతుందని ,వితంతువులు, వయోవృద్ధులకు, ఇతర లబ్ధిదారులకు, అంగవైకల్యం కలిగిన వారికి పెంచిన పింఛన్లు సిబ్బంది జాగ్రత్తగా పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి పింఛను పం పిణీ ప్రారంభించామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారం ఎంత ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లను అరియర్స్ తో సహా కలిపి అందజేయడం జరిగిందన్నారు.


పింఛన్ల పంపిణీ ఒక చరిత్ర: ఎమ్మెల్యే జీవీ

ప్రజాశక్తి-వినుకొండ

చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేలు పెన్షన్ను 4000లకు ఒకేసారి పెంచి మూడు నెలల బకాయి కలిపి 7000 పెన్షన్ సీఎం హెూదాలో నేరుగా లబ్ధిదారుల వద్దకు వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం దేశంలోని ఒక చరిత్రని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శావల్యాపురంలో ఆయన ప్రారంభించారు. అలాగే వినకొండ పట్టణంలోని 12వ వార్డు అంబేద్కర్ కాలనీ, నూజెండ్లలో పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు , నియోజవర్గ జనసేన సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్ లు పంపిణీ చేశారు.


పిడుగురాళ్ళలో 95శాతంపైగా పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మెదటి రోజు సోమవారం పట్టణంలో 95శాతం పైగా పూర్తిఅయినట్లు అధికారులు తెలిపారు.పట్టణంలోని పలు వార్డులలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది అవ్వతాతలు ముఖాల్లో నేడు చిరునవ్వు కని పిస్తోం దన్నారు. ఎమ్మెల్యే యరపతినేని మాట్లడుతూ గాడితప్పిన రాష్ట్రాన్ని దారిలో పెట్టడం చంద్రబాబుకే సాధ్య మన్నారు.

అవ్వతాతల సంక్షేమం టిడిపితోనే

ప్రజాశక్తి-మాచర్ల

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అవిర్భావంతోనే సంక్షేమానికి పెద్దపీట పడిందని ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక 13వ వార్డలో పెన్షన్ పంపిణి కార్యక్రమాన్ని ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి వారు తమ అనుచరులకు నకిలి సర్టిఫికేట్స్ పెట్టి పెన్షన్స్ తీసుకుంటున్నారని, వాటిని అధికారులతో విచారించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. సర్టిఫికేట్స్ జారి చేసిన వారిపై కూడ చర్యలు తప్పవని హెచ్చ రించారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్లకు పునాది టిడిపి

ప్రజాశక్తి-పెదకూరపాడు

సామాజిక పెన్షన్లకు పునాది వేసింది తెలుగుదేశం పార్టీ అని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తెలిపారు. పెదకూరపాడు లోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే పెన్ష న్లను పంపిణీ చేశారు.

పెన్షన్ పెంపు హామీ నెరవేర్చాం

ప్రజాశక్తి-బెల్లంకొండ

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ ఇచ్చిన సామాజిక పింఛన్ పెంపు హామీని నెరవేర్చామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీని అధి కారులు ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. మండలం లోని చంద్రాజుపాలెంలో పింఛన్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. స్వయంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెంచిన పింఛన్‌ను అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివి

ప్రజాశక్తి-క్రోసూరు

ఐదు మండల కేంద్రాల్లోనూ, ఇరవై గ్రామాల్లో స్వయంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెంచిన పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ పింఛన్ల పెంపు పేటెంట్ తెలుగుదేశం దేనని అన్నారు. నియోజకవర్గంలో పింఛన్‌దారులకు దాదాపు 30 కోట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.. .

పండుగల సామాజిక పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-విజయపురిసౌత్

సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మాచర్ల నియోజకవర్గంలో పండుగల నిర్వ హించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఈ కార్యక్రమాన్ని వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రారంభించారు. అనంతరం మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో లబ్ధిదారులకు పింఛన్ అంద జేశారు. దుర్గి, కారంపూడి, రెంటచింతల మండ లాలలో పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

94 శాతం పింఛన్ నగదు పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకొనేలా ఉదయం 6 గంటల నుండి పింఛన్ నగదు పంపిణీని గ్రామాలలో చేపట్టినట్టు ఎంపీడీవో ఏవి రంగనాయకులు తెలిపారు.ఈపూరు, కొచ్చర్ల,అంగలూరు, ముప్పాళ్ళ గ్రామాలలో ఎమ్మార్వో దిలీప్ కుమార్, ఎంపీడీవో ఏవి రంగనాయకులు టిడిపి ప్రభుత్వం పెంచిన పింఛను నగదును లబ్ధిదారులకు వివరిస్తూ నగదును అందజేశారు. సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ రాత్రి 7 గంటల తర్వాత కూడా నగదు పంపిణీ కార్యక్రమం కొనసాగిందన్నారు . మొత్తం మండలంలో 6537 మంది లబ్ధిదారులు ఉన్నారని వారిలో 416 మంది లబ్ధిదారులకు పింఛను నగదు నేడు అందజేస్తామన్నారు. ఆయా గ్రామాల్లో సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు పింఛన్ నగదును లబ్ధిదారులకు అందజేశారు .

పింఛన్లు పంపిణీ చేసిన కన్నా నాగరాజు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఫించన్లు పంపిణీ చేశారు. గోళ్ళపాడు,లంకెలకూరపాడు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తనయుడు మాజీ మేయర్ కన్నా నాగరాజు పాల్గొని ఫించన్లు పంపిణీ చేశారు.

రొంపిచర్ల మండలంలో..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పెన్షన్లు పంపిణీ కార్యక్రమం రొంపిచర్ల మండలంలో అట్టహాసంగా జరిగింది. మండలంలో అన్ని గ్రామాల్లో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామా లలో గ్రామకార్యదర్శులు, గ్రామ సచివాలయాల సిబ్బంది రాత్రి వరకు ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో దివ్యాంగుల కార్పోరేషన్ మాజీ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారం భించారు. మండలంలో కర్లకుంటలో, సంతగుడిపాడు లో, వి.రెడ్డిపాలెంలో, కొనకంచివారిపాలెంలో పెన్షన్ల పం పిణీ కార్యక్రమం జరిగింది.

రేషన్ పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రేషన్ పంపిణీ పారదర్శకంగా జరగాలని రేషన్ పంపిణీలో అవకతవకలకు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. సోమవారం నరసరావుపేట పట్టణంలోని బరంపేట వద్ద సంచార వాహనంలో రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. లబ్ధిదారులకు త్వరితగతిన రేషన్ సరుకులను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ సిబ్బంది కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పింఛన్ల పంపిణీ




ప్రజాశక్తి తెనాలి

కూటమి ప్రభుత్వంలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. తెనాలి పట్టణం నియోజకవర్గ రూరల్ గ్రామాలు నందివెలుగు, కొలకలూరు, బుర్రిపాలెం గ్రామాలలో జరిగిన పింఛన్ల పంపిణీలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కూటమి పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, నిర్వహించిన పించన్ల పంపిణీ లో ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పలుచోట్ల పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిజమైన సంక్షేమానికి మారుపేరు టిడిపి అన్నారు. రూ.200గా ఉన్న పించనును రూ. 2వేలకు, రూ. 3వేలుగా ఉన్న పెన్షన్ రూ.4వేలకు ఒకేసారి పెంచిన ఘనత చంద్రబాబు నాయుడదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రూ.2వేల పెన్షన్ ను రూ.3వేలకు పెంచటానికి జగన్ కు ఐదేళ్ల కాలం పట్టిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా లేని విధంగా పెన్షన్ పెంచి పంచటం చారిత్రాత్మక ఘట్టమన్నారు. పేదవాడి అభివద్ధికి నిరంతరం ఆలోచించి కష్టపడే నాయకుడు చంద్రబాబు నాయుడని ఆలపాటి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, కొలకలూరు సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి, వై.అనిత, నన్నపనేని లింగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పొన్నూరు, చేబ్రోలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన పలు హామీలపై సంతకాలు చేయడమే కాకుండా, ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు చెప్పిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశంసించారు. పొన్నూరు పట్టణం నిడుబ్రోలు లోని క్యాబిన్ పేట, షరాబజార్ లోని చాందిని చౌక్, పొన్నూరు మండలం చింతలపూడి, వెల్లలూరులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సభలో ఎమ్మెల్యే దూళిపాళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చాందిని చౌక్ వద్ద జరిగిన పింఛన్ల పంపిణీ సభకు నియోజకవర్గ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ బాజీ సాహెబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పట్టణంలో 5,950 మంది పింఛన్దారులకు 4,09,41,500 రూపాయలు, మండల పరిధి లోని10,156 మందికి 6,70,32,000 రూపాయిలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిఎంఈ. నయీమ్ అహ్మద్, ఎంపీడీవో పి. రత్నజ్యోతి, మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల, సచివాలయాల సిబ్బందితోపాటు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మార్కండేయ బాబు, తదితరులు పాల్గొన్నారు.చేబ్రోలు మండలం కేంద్రంలోని ఉప్పరపాలెం రామ మందిరం సెంటర్ వద్ద ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పింఛన్ల పంపిణీ చేశారు.





ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరు, రాయపూడి, పెదపరిమి గ్రామాల్లో జరిగిన ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. గ్రామాల్లో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లవద్దకు వెళ్లి ఫించన్లు ఒక్కొక్కరికి రూ 7వేలు చొప్పున అందజేశారు. ఫించన్లు, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలుచేసింది టిడిపి అని,అదేదో తమ ఘనత అన్నట్లు వైసిపి ప్రచారం చేసు కుందని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు.

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వేకువ జాము నుండే గ్రామ సచివాలయ సిబ్బంది వృద్ధులకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. మండలంలోని అబ్బినేని గుంట పాలెంలో పత్తిపాడు శాసనసభ్యులు బి రామాంజనేయులు పెన్షన్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. రూ. 7000 అందుకున్న వృద్ధులు ఆనందంతో మాట నిలబెట్టుకున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్‌కు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల

పెన్షన్ డబ్బులను మీ అవసరాల కోసం ఉపయోగించుకోవాల్సిందిగా డిపిఓ కుసుమ శ్రీదేవి లబ్ధిదారులను కోరారు .మండల కేంద్రం దుగ్గిరాలలోని యాదవ్ పాలెంలో ఆమె పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి భార్గవి ఈ ఓపిఆర్డి శ్రీనివాసరావు కార్యదర్శి ఎం శరత్ గ్రామ సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపరలో కూటమి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను జనసేన నాయకులు భీమవరపు వేణుగోపాల్ రెడ్డి భీమవరపు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలో ఎన్టిఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బందితో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, నాయకులు గొర్ల వేణుగోపాలరెడ్డి, బుర్రముక్కు వెంకటరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరంలో పింఛను పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, టిడిపి గ్రామ కార్యదర్శి మద్దినేని సుబ్రమణ్యం, కొడవటి సురేష్, లక్ష్మణరావు, కామినేని సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు. చిర్రావూరు గ్రామంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు ఉదయం 6 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావ జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కాళీ కృష్ణ పాల్గొన్నారు. గుండిమెడలో పింఛన్‌తో పాటు స్వీట్ బాక్సులను కూడా లబ్ధిదారులకు టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ పంపిణీ చేశారు

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి పట్టణం 13వ వార్డులోని ఇస్లాంపేటలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ ఆర్థిక సహకారంతో ప్రభుత్వం అందించే పెన్షన్‌తో సొమ్ముతో పాటు షేక్ రియాజ్ సహకారంతో ప్రతి పెన్షన్‌దారుడికి బట్టలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులు నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొని మహిళలకు చీర జాకెట్, మగవారికి పంచె పంపిణీ చేశారు.





ర్యాలీని ప్రారంభిస్తున్న ఏఎమ్ఓ ప్రభాకర్ రెడ్డి

డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ ప్రారంభం

ప్రజాశక్తి తెనాలి

దేశ వ్యాప్తంగా జరుగుతున్న డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీని పట్టణంలో అసిస్టెంట్ మలేరియా అధికారి శిరసాని ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. చినరావూరు లో స్థానిక మలేరియా, ఫైలేరియా విభాగాల సిబ్బంది, డాక్టర్ పాల్ రాజ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ సెక్రెటరీ పానుగంటి రాధిక సహకారంతో ఆ కళాశాల విద్యార్థినిలతో కలిసి డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి మాట్లాడుతూ జూన్ మాసాన్ని మలేరియా వ్యతిరేక మాసంగా జరుపుకున్నామని, అదేవిధంగా ప్రతి ఏటా జూలై మాసాన్ని డెంగీ వ్యతిరేక మాసముగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి ఎం.చంద్రమౌళి, డాక్టర్ పాల్ రాజ్ నర్సింగ్ కళాశాల సెక్రటరీ పానుగంటి రాధిక తదితరులు పాల్గొన్నారు.

రోజూ జ్వరం ఉంటే వైద్యపరీక్షలు చేయించుకోండి

ప్రజాశక్తి దుగ్గిరాల : జ్వరం వచ్చిన అనంతరం మూడు రోజులకు మించి జ్వరం ఉన్నట్లయితే వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిందిగా స్థానిక పిహెచ్ సి డాక్టర్ ఇందిరా తెలిపారు. సోమవారం డెంగీ నివా రణ మాసోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డెంగీ లక్షణాలను తెలుపుతూ ఎక్కువ నిద్ర పోవాలనుకోవడం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, కండారాల నొప్పులు, వాంతులు, శరీర ంపై దద్దుర్లు లాంటి లక్షణాలు ఉన్న వెంటనే పి.హెచ్.సి ని సంప్రదించాలని అవసరమైన వైద్య పరీక్షలు మందులు ఉచితంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పి నిర్మల మాట్లాడుతు మండల పరిధిలో ఐదు గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు ఉన్నాయని ప్రతి 15 రోజులకు ఒకసారి వాటిని శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు మెరిట్ బహుమతులు

ప్రజాశక్తి చేబ్రోలు

నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు తన తండ్రి పేరుతో మెరిట్ స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చేశారు. దీనికొరకు రూ.25వేలను ఫిక్సెడ్ డిపాజిట్ చేశారు. ప్రతి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎఫ్‌డి ఇంట్రస్ట్‌ను అందజేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎం ఏడు కొండలను ఈ సందర్భంగా సోమవారం మండల విద్యాశాఖ అధికారి -2 రాయల సుబ్బారావు మరియు ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు ఏ శ్రీనివాసరావు తదితరులు అభినందించారు. ప్రధానోపాధ్యాయుల స్ఫూర్తితో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామస్తులు, పేద మరియు మెరిట్ విద్యార్థులని ప్రోత్సహించడానికి ముందుకు వస్తే మరి కొంతమంది పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సా హకరము వుండి మేలు జరుగుతుందని ఎంఇఒ సూచించారు.

జిఎస్‌టితో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగు

రైల్వే డిఆర్ఎం రామకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిఎస్‌టి అమలుతో భారత ఆర్థిక వ్యవస్థ మరింత పుంజుకుంటుందని గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ అన్నారు. సోమవారం టుబాకో అసోసియేషన్ హాలులో జరిగిన 8వ జిఎస్‌టి దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు జిఎస్‌టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద సంస్కరణలలో జిఎస్‌టి ఒక్కటని అన్నారు. జిఎస్‌టితో పన్నుల రంగంలో భారీ మార్పులు వచ్చాయన్నారు. పన్నుల వ్యవస్థ గాడిన పడి ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందన్నారు. టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిఎస్‌టి వల్ల వినియోగదా రులకు, ఉత్పత్తిదారులకు మేలు జరుగుతుందన్నారు. సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో జిఎస్‌టి వసూళ్లు ఆర్థికంగా గణనీయమైన వృద్ధిని సాధించాయన్నారు. 2017లో దేశంలో జిఎస్‌టి వసూళ్లు రూ.93 వేల కోట్లు కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.2.10 లక్షల కోట్లకు చేరిందన్నారు. గుంటూరు జిఎస్‌టి కమిషనరేట్‌లో గత ఆర్థిక సంవత్సరంలో రూ.403 కోట్ల మేరకు జిఎస్‌టి ఎగవేసినట్టు గుర్తించగా దీనిలో రూ.280 కోట్ల వసూలుచేశామన్నారు. 2023-24లో జిఎస్‌టి ద్వారా గుంటూరు కమిషనరేట్‌కు రూ.7 వేలకోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా జిఎస్‌టి పన్నులు చెల్లించిన వారికి, టాక్స్ పేయర్స్‌కు సన్మానం జరిగింది. జిఎస్‌టి రిటైర్డు కమిషనర్ వీరవల్లి అంకినీడు ప్రసాద్‌ను సన్మానించారు. అదనపు కమిషనర్లు జి.రామకృష్ణ రాజు యాదవ్, ఉపేంద్రకుమార్, అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్, నాగరాజు, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి తెనాలి

పాఠశాలలు పున:ప్రారంభమైన నేపద్యంలో వేజళ్ల వెంకట సుబ్బారావు పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, కలర్ క్రేయాన్స్, పెన్నులు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన వేజళ్ల వెంకట సుబ్బారావు స్మారక విద్యా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్ మాట్లాడారు. తన తండ్రి పేరిట 2017 లో పురపాలక అనుమతితో బిసి కాలనీ పట్టణ కళాకారుల సంఘం భవనంలో పాఠశాలను ప్రారంభించి, తదుపరి స్వతహాగా పాఠశాల భవనాన్ని నిర్మించినట్లు చెప్పారు. ట్రస్టు కార్యదర్శి వేజళ్ల నవ్య, ట్రస్టు సభ్యులు భీమవరపు శివరామకృష్ణ లు విద్యార్థులకు అవసరమగు విద్యాసామగ్రిని సమకూర్చారన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరం కృషిచేస్తామని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని విద్యార్థులకు వివరించారు. వారి ద్వారా తల్లిదండ్రులలో అవగాహన పెంచాల్సిందిగా కోరారు. వారికి చేతి గుడ్డ సంచులను పంపిణీ చేశారు. సిఆర్పి శ్రీదేవి, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి టి యస్ ప్రసాదు, ప్రధానో పాధ్యాయులు బసవేశ్వరరావు ట్రస్ట్ సేవలను ప్రశంసించారు.



అమరావతికి రూ. 10 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తుళ్లూరు:రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్‌కు పెదపరిమి గ్రామానికి చెందిన పాలకీటి తిరుపతయ్య రూ 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ గ్రామంలో ఫించన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తిరుపతయ్య ఎమ్మెల్యే కు రూ 10 వేలు అందజేశారు .సొంత పొలం, ఆస్తిపాస్తులు లేకపోయినా తిరుపతయ్య పిచ్చి కంప, ముళ్ల చెట్లతో అడవిలా మారిన అమరావతి రాజధానిని చూసి ఆవేదన చెంది జంగిల్ క్లియరెన్స్ కు తన వంతు సాయంతో ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా తిరుపతయ్యను ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, నాయకులు,గ్రామస్తులు అభినందించారు.

సమాజంలో వైద్యవృత్తికి ఉన్నత స్థానం

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న డాక్టర్ రఘునందన్


భాష్యం విద్యా మెడెక్స్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందిరంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎడ్యుకేషన్ అకడ మిక్ డైరెక్టర్ డాక్టర్ రఘు నందన్ మాట్లాడుతూ సమా జంలో వైద్యవృత్తి ఉన్నత మైందని, ప్రజల ఆరోగ్యం డాక్టర్ల చేతుల్లో ఉంటుందన్నారు. అనంతరం వైద్య విద్యార్థుల కోసం ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ సుధీర్‌కుమార్ సంద్ర ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల శ్రమను గుర్తించి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ వైద్యవృత్తి అన్ని వృత్తులలో ఉత్తమమైందన్నారు. భాష్యం పూర్వ విద్యార్థి డాక్టర్ సాయిసౌమ్య మాట్లాడుతూ భాష్యం మెడెక్స్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తొలుత బిసి రాయ్ చిత్రపటానికి నివాళులర్పించారు. సభలో భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌పి స్కూల్లో వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు


చిన్నారులతో డాక్టర్ కృష్ణప్రసాద్ తదితరులు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో సోమవారం జాతీయ వైద్యులు దినోత్సవం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ డాక్టర్ బిదాన్‌చంద్రరాయ్ చిత్రపటానికి ఊలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుడిగా, రాజకీయ నాయకుడిగా బిసి రాయ్ సేవలను కొనియాడారు. దేశ సేవలో వైద్యులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, ముఖ్యంగా కోవిడ్ సమయంలో వైద్యుల సేవలను ప్రతి ఒక్కరూ స్వయంగా చూశారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఏఒ వెంకటరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లావు రత్తయ్య

విజ్ఞాన్‌లో బి.టెక్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల్లో చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియ అని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ సోమవారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచ సూత్రాలైన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్లానింగ్- ట్రైనింగ్‌నింగ్- కమ్యూనికేషన్ సిస్టమ్, కౌన్సిలింగ్ సిస్టమ్, సీఆర్‌టీ తరగతులు, బోధన పద్ధతి వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవి తంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ పిల్లలను బాగా ప్రోత్సహిస్తే ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. చదువుతోపాటు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌కు నాక్-ఎ గ్రేడ్

ప్రజాశక్తి-గుంటూరు


ధ్రువీకరణపత్రం అందుకుంటున్న ప్రిన్సిపాల్ తదితరులు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజికి నాక్-ఎ గ్రేడ్ లభించింది. దేశవ్యాప్తంగా కళాశాలల్లో నాణ్యతా ప్రమాణాలపై ఇచ్చే గుర్తింపు ప్రిక్రియలో భాగంగా పీర్ బృందం ఇటీవల కళాశాలను సందర్శించింది. జూన్ 30న నాక్ ఎ గ్రేడ్ ఇస్తూ ధృవీకరించిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి.పి. సంతోషం వ్యక్తం చేశారు. అధ్యాపకులు, సిబ్బందిని అభినందించారు.

గ్రీవెన్స్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి - కలెక్టర్ గ్రీవెన్స్‌కు 142 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మి కుమారి, ఎం.గంగ రాజు, డిఆర్‌ఓ పెద్ది రోజా, ఆర్డీఓ పి. శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 142 అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన అర్జీలను మనసు పెట్టి క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి ముందు పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పరిష్కారంపై శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. నిర్ణీత గడువు లోపు ఫిర్యాదులు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్‌ఎ లోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటి సిఈఓ మోహన్ రావు, డీఆర్డీఏ, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్ , వేణుగోపాల్, డియం అండ్ హెచ్ డాక్టర్ విజయలక్ష్మి , ఎస్.ఈ పంచాయితీ రాజ్ గుర్రం బ్రహ్మయ్య, సిపిఓ శేషశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూధన్, డిఈఓ శైలజ, ఎల్ డి యం మహీపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తప్పుడు నివేదిక వల్ల పెన్షన్ రావట్లేదు



వైద్యులు తన భర్త వైకల్య స్థాయిని నిర్ణయి చంటంలో తప్పుడు ధృవ పత్రాలు ఇవ్వటం వల్ల పెన్షన్ రావట్లేదని తిరుమలశెట్టి వెంకట రమణ తెలిపారు. సోమవారం తన భర్త తిరుమలశెట్టి శ్రీనివాసరావుతో కలిసి స్పందనలో అర్జీ అంద చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7 సంవత్సరాల క్రితం పెరాలసిస్ వచ్చిందని, పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవటానికి పొన్నూరు పిహెచ్‌సిలో ధృవీకరణ పత్రం కోసం వెళ్లగా వైద్యులు వికలత్వం '0' శాతం ఉందని తప్పుడు ధృవపత్రం ఇచ్చారన్నారు. తన భర్త కదలలేని పరిస్థితిలో ఉన్నాడని, కానీ వైద్యులు తప్పుడు ధృవపత్రం ఇచ్చారన్నారు. కావున తమకు న్యాయం చేసి, పెన్షన్ ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్‌ని గ్రీవెన్స్‌లో కోరారు.

తాగునీటిని నిర్మాణాలకు తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు



నగరంలో తాగునీటి సరఫరాపై అందే ఫిర్యా దులు, ఆర్జీలను వెంటనే పరిష్కారించాలని తాగు నీటిని నిర్మాణ పను లకు సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో గ్రీవెన్స్ నిర్వహించారు.తొలుత గత సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రీవెన్స్‌లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నగరంలో త్రాగునీటి సరఫరాపై ప్రజల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయని, త్రాగడానికి ఇవ్వాల్సిన నీటిని నిర్మాణ పనులకు తరలిస్తున్నారని, సదరు ఫిర్యాదులను తక్షణం పరిశీలించి, భాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. అలాగే ప్రజల నుండి పిజిఆర్ఎస్ కు అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించా లన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించిన 55 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, ఎస్ఈ శ్యాం సుందర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్‌ఓ మధుసూదన్, మేనేజర్ ఎస్.ఎన్. ప్రసాద్, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ప్రజాశక్తి సిబ్బంది

వైద్యుల దినోత్సవ ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి రూపొందించిన ప్రత్యేక సంచికను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వైద్యుల సేవలను గుర్తుంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా, గుంటూరు సిటీ ఇన్‌చార్జ్‌లు సిహెచ్.శంకర్, కె.సుధీర్, ఖాజా, ప్రశాంత్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పొన్నూరు

ప్రజాశక్తి దినపత్రిక తనదైన శైలిలో ప్రజా సమస్యలపై కలానికి పదును పెడుతూ, ప్రభుత్వాలపై నిరంతరం అక్షర సమరం చేస్తున్న యాజ మాన్యాన్ని పొన్నూరు ఈబిహెచ్ అడ్మినిస్ట్రేటర్ కెప్టెన్ కాగిత కనకరత్నం ప్రశంసించారు. సోమవారం ఆయన చాంబర్లో ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక వెలువరించిన ప్రత్యేక సంచికను కెప్టెన్ కాగిత కనక రత్నం, సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ